నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
శుక్రవారం
30,మే, 2025

## పెదపాడు గ్రంథాలయంలో విద్యార్థులకు శిక్షణ తరగతులు



దెందులూరు మే 29 నవభూమి:పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం విద్యార్థిని విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ కుమారి నీలాద్రి నాగపావని ఆంధ్ర కేసరి" టంగుటూరి ప్రకాశం"పంతులు గారి జీవితచరిత్రను విపులంగా తెలియపరచి,ఈయన ది: 23/08/1872లో జన్మించినారని,ది: 20/05/1957లులో మరణించినారని, సుప్రసిద్ధ స్వతంత్ర సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి,నిరుపేద కుటుంబంలో పుట్టి వారాలు చేసుకుంటూ చదువుకుని ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయ్యారు. 1940,50 దశకాల్లో ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకరు, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయాక పాత్ర పోషించాడు, మద్రాసులో సైమన్ కమిషన్ కు వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కి ఎదురుగా గుండె నుంచి "ఆంధ్ర కేసరి'అని పేరుపొందునారు అని తెలియజేశారు.అనంతరం శ్రీమతి మాధురి రచించిన "దురాశ" పుస్తకం నుండి "చిలుక రాజు"అనే కథను విద్యార్థులచే చదివించడం, కథలు చెప్పించడం,పుస్తక సమీక్ష చేయించడం జరిగినది.తరువాత విద్యార్థిని విద్యార్థులకు "స్వర్ణాంధ్ర-2047"అనే అంశం మీద "చిత్రలేఖనా పోటీలు" నిర్వహించుట జరిగినది.ఈ కార్యక్రమమునకు 28 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని నారు. ఈ కార్యక్రమం అంతయు గ్రంథాలయ అధికారి శ్రీ దుగ్గిపోగు జాన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించుట జరిగినది.పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంచి పెట్టడం జరిగినది అని తెలియజేశారు.

## మహానాడు కార్యక్రమం బాగా సక్సెస్ అయింది

### అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ



**అనంత పురం మే 29 నవభూమి :**ఘనంగా కడపలో మహానాడు వేడుకలో పాలు పంచుకోవడం గర్వంగా ఉంది. అద్భుతమైన వాతావరణం,ఉత్సాహభరితమైన పసుపు సైనికుల మధ్య%ా% వేదికపై నుంచి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆత్మీయంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.నాయకులంతా ఐక్యతా శంఖారావంతో ఒకే స్వరం వినిపించారు.కార్యకర్తల కోలాహలం, పసుపు జెండాల రెపరెపలు, ఉత్సాహభరిత నినాదాలతో మహానాడు కన్నుల పండుగగా మారింది. మహానాడు మొట్టమొదటిసారిగా కడప నగరంలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఈ మహానాడు వీక్షించడానికి ప్రజలు నాయకులు కార్యకర్తలు లక్షలాది సంఖ్యలో వచ్చారని ఇది ఒక చరిత్రని మైలురాయిగా నిలిచిపోతుందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన హామీలన్నింటిని జూన్ నెల నెరవేరుస్తాడని అన్నారు. పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పాలం నరసా నాయుడు, ఎడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ జెడ్పిటిసి రామలింగారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మహిళలు మృతి :ఇద్దరి పరిస్థితి విషమం





**మేదరమెట్ల, మే 29 (నవభూమి)** కొరిశపాడు మండలంలోని మేదరమెట్ల జాతీయ రహదారి వద్ద గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తెనాలి నుంచి అరుణాచలం వెళుతున్న ఒక కుటుంబం ప్రయాణిస్తున్న కారు మధ్యలోని డివైడర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా అదుపు తప్పి పల్టీలు కొడుతూ ముందుకు దూసుకెళ్లింది.ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో ఒక మహిళ సంఘటనా స్థలంలోనే మృతి చెందింది. సమాచారం అందుకున్న సీఐ మల్లికార్జునరావు, ఎస్సై మహమ్మద్ రఫీలు పోలీసు సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. తీవ్రంగా గాయపడిన నలుగురిని అంబులెన్స్‌లో ఒంగోలు లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.ప్రమాద సమయంలో అటుగా ప్రయాణిస్తున్న చీరాల వైసీపీ సమన్వయకర్త కరణం వెంకటేష్ తన వాహనాన్ని ఆపి, తన అనుచరులతో కలిసి సహాయ చర్యల్లో పాల్గొన్నారు. పోలీసులు ఘటన వివరాలు ఆయనకు వివరించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో మరో ఇద్దరు మహిళలు మృతి చెందారు. మృతి చెందిన వారిని కన్నెగంటి సూర్య కుమారి, సరస్వతి కుమారి, ఝాన్సీ రాణిలుగా పోలీసులు గుర్తించారు. మిగతా ఇద్దరికి వైద్యులు మెరుగైన చికిత్స అందిస్తున్నారు.ప్రమాదం విషయం తెలిసిన వెంటనే ఎస్సై మహమ్మద్ రఫీ ఆసుపత్రికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అవసరమైతే మెరుగైన వైద్యం అందించాలంటూ వైద్యులను కోరారు. ప్రస్తుతం పోలీసులు ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## మహానాడు వేదికపై ఉమ్మడి ప్రకాశం నేతల సందడి

**కడప, మే 29నవభూమి :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు బహిరంగ సభ కడప వేదికపై పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సభకు ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన టీడీపీ నేతలు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.వేదికపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలా వీరాంజనేయ స్వామి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, చీరాల ఎమ్మెల్యే ఎం. ఎం. కొండయ్య, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కసాని బాలాజీ, మెరైన్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య తదితరులు పాల్గొన్నారు.వారు పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచేలా మాట్లాడుతూ మహానాడు విజయవంతంగా కొనసాగించేందుకు తమ మద్దతు తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన నేతల సమష్టి హాజరు ఈ సభకు ప్రత్యేక ఆకర్షణగా మారింది.పార్టీ భవిష్యత్తుపై చర్చలు, అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి పెట్టేలా నేతలు కార్యాచరణను స్పష్టంగా ప్రకటించారు. సభ వేదికను సందర్శించిన కార్యకర్తలు తమ నాయకులను , అభివాదాలు తెలిపారు.



### పంట కాల్వల మరమ్మతు పనులను

# వేగంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి





**బాపట్ల నవభూమి :** పంట కాల్వల పూడికతీత, మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయాలని జల వనరుల శాఖ ఇంజినీర్లను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. కర్లపాలెం మండలంలో కలెక్టర్ వెంకట మురళి గురువారం విస్తృతంగా పర్యటించారు. రూ.12 లక్షలతో తిమ్మరాజు కాల్వ మరమ్మతు పనులకు జిల్లా కలెక్టర్ భూమి పూజ చేసి ప్రారంభించారు. కాల్వల పూడికతీత పనులను పరిశీలించారు. దమ్మన్న వారిపాలెంలోని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని పరిశీలించారు.వ్యవసాయ రంగంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. రైతుల పక్షపాతి ప్రభుత్వంగా రైతుల వెంట నిలిచిందన్నారు. రైతులకు మేలు చేయడమే లక్ష్యంతో పంట కాల్వల పూడికతీత, మరమ్మతు పనులను చేపట్టిందన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన బాపట్ల జిల్లాలో పంట కాల్వలను ఎప్పటికప్పుడు పూడిక తీత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయకట్టు భూములన్నింటికీ సాగునీరు చేరేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. కాల్వలలో నీరు సజావుగా దిగువ ప్రాంతాలకు వెళ్తే రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ విషయాలను అధికారులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కృష్ణ పశ్చిమ డెల్టా పరిధిలోని పంటకాల్వల మరమ్మతులకు నిధులు విడుదల చేసిందన్నారు. బాపట్ల జిల్లాలోని కాల్వలపై 454 పనులు గుర్తించి ప్రతిపాదనల పంపగా ప్రభుత్వం రూ.12.59 కోట్లు నిధులను విడుదల చేసిందన్నారు. వాటితో జిల్లా వ్యాప్తంగా మరమ్మతు పనులు మొదలయ్యాయన్నారు. తిమ్మరాజుపాలెం గ్రామానికి వెళ్లే పంట కాలువ 10 కిలోమీటర్ల మేర మరమ్మతు పనులు ప్రారంభం అయ్యాయన్నారు. వర్షాలు రాకమునుపే, చేపట్టిన పనులన్నిటిని పూర్తిచేయాలని జల వనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులకు ఆయన సూచించారు.గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. భావితరాల కొరకు పర్యావరణాన్ని కాపాడాలని, పర్యావరణ పరిరక్షణతోనే ప్రజల ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. ఆ గ్రామంలో చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. 350 గృహాల నుంచి వెలువడే చెత్తను గ్రామం వెలుపల డంపింగ్ చేయడంపై అధికారులను ప్రశ్నించారు. ఆ గ్రామానికి ఇద్దరు క్లాప్ మిత్రులు ఉండడం ఏమిటని, జనాభా సంఖ్యను బట్టి క్లాప్ మిత్రులను ఏర్పాటు చేసుకోవాలని డిపిఓ కి సూచించారు. ఏ గ్రామంలోనైనా చెత్త దిబ్బలు కనిపించరాదన్నారు. చెత్తను కాల్చివేయడం ద్వారా పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. పరిసరాలలో పరిశుభ్రత లోపిస్తే ప్రజలు రోగాల భారిన పడతారన్నారు. ప్రతి ఇంటి వద్దనే ప్రజలు పొడి చెత్త, తడి చెత్త ను వేరుపరిచేలా అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు వేరుగా, ఇనుము వంటి లోహాలు వేరుగా, గాజు పదార్థాలు వేరుగా, భూమిలో కూలిపోయే పదార్థాలను వేరు చేసి చెత్త కుండిలో వేయాలన్నారు. కుళ్లిపోయే పదార్థాలను చెత్త సంపద కేంద్రంలో వేరుపరచి సంపద సృష్టికి సహకరించాలన్నారు. తద్వారా పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదనే విషయాలను గ్రామస్తులకు వివరించాలన్నారు. ప్లాస్టిక్ ఉద్గారాలను వేరుచేసి విక్రయించుకునే పద్ధతులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలలో అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. అధికారులు ఛాలెంజ్ గా పనిచేయాలని సూచించారు. దుకాణాల వద్ద ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని నియంత్రించుకోవాలన్నారు. తదుపరి పర్యటనలో అధికారుల పద్ధతి మారకపోతే క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. ఆయన వెంట జలవనరుల శాఖ ఎస్ఈ వెంకటరత్నం, డిపిఓ ప్రభాకర్, బాపట్ల ఇంచార్జి ఆర్డీవో లవన్న, డిఈ జాకిర్, ఎండిఓ ఏ శ్రీనివాసరావు, తహసిల్దార్ సుందరమ్మ, తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి



**బాపట్ల -నవభూమి : :** వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై చంద్రావతి తెలిపారు.బాపట్ల పట్టణం ఆంజనేయస్వామి గుడి వద్ద గురువారం పట్టణ ఎస్సై చంద్రావతి, వాహనాల తనిఖీలు చేశారు. వాహనదారులకు కొన్ని సూచనలను సూచించారు. పట్టణంలో మైనర్లు ఎక్కువగా వాహనాలు నడపడం వల్ల ఎక్కువగా యాక్సిడెంట్ కు కారణం అవుతున్నారన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము, వాహన దారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని అలాగే డ్రైవింగ్ లైసెన్స్ వాహన పత్రాలు వాహనంలో ఉంచుకోవాలని తెలిపారు. పట్టణంలో కొన్ని వాహన తనిఖీ చేయగా డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి అపరాధ రుసుము విధిస్తూ, మరోసారి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణంలో ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలన్నారు.

## మహానాడు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### మంత్రి గొట్టిపాటి రవికుమార్



**కడప, మే 29నవభూమి :**కడపలో తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన మహానాడు కార్యక్రమాన్ని ఘనవిజయంతో ముగించిన నాయకులకు, కార్యకర్తలకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.మహానాడు వేదికపై జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పట్ల కార్యకర్తల్లో నెలకొన్న అపార నమ్మకాన్ని, యువ నాయకుడు నారా లోకేష్ పట్ల ఉన్న విశ్వాసాన్ని ప్రతిఒక్కరి ముఖంలో స్పష్టంగా చూశామని మంత్రి వ్యాఖ్యానించారు. ఈ ఉత్సవాన్ని విజయవంతంగా మార్చిన ప్రతి కార్యకర్త పేరుపేరునా గుర్తించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఎటువంటి ఆటంకాలు లేకుండా, కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీల కృషిని మంత్రి ప్రశంసించారు. కార్యాచరణకు సహకరించిన యంత్రాంగానికి కూడా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో "ఇది తెలుగుదేశం పార్టీ బలాన్ని మరోసారి నిరూపించిన ఘటన. ప్రతి ఒక్కరి తోడ్పాటు ఈ విజయానికి మూలం" అని పేర్కొన్నారు.

## ఆర్ఎంపీ వైద్యులు గర్భిణీ స్త్రీలను

# స్కాన్‌సెంటర్లకు పంపవద్దు

### డియంహెచ్ ఓ డాక్టర్ ఈ బి. దేవి



**అనంత పురం మే 29 నవభూమి :** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం స్కాన్ సెంటర్ డాక్టర్స్ లేదా నిర్వహకులు గర్భిణీ స్త్రీలు తమ స్కాన్ సెంటర్లకు వచ్చినప్పుడు ఎవరి రెఫర్తో స్కాన్ కొరకు వచ్చి ఉన్నారు ,ఆ డాక్టర్ యొక్క రిఫరల్ స్లిప్స్ స్కాన్ సెంటర్ వారు తమ దగ్గర ఉంచుకోవాలని వాటిని తనిఖీ అధికారులు వచ్చినప్పుడు చూపించాలన్నారు.ముఖ్యంగా ఆర్.ఎం.పి చికిత్స కేంద్రాలను నిర్వహించువారు గర్భిణీ స్త్రీలను స్కాన్ల కొరకు పంపినప్పుడు అలాంటి వారికి స్కాన్ నిర్వహించకూడదని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఒక ప్రకటనలో తెలియజేశారు .పి సి పి యన్ డి టి చట్టాన్ని ధిక్కరించిన యెడల పిసిపిఎన్డిటి చట్టము 1994 ప్రకారం స్కాన్ నిర్వాహకులను శిక్షించడం జరుగుతుందని తెలిపారు.గర్భిణీ స్త్రీలు వైద్యం కోసం ప్రభుత్వ వైద్య సిబ్బందిని ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించాలని ప్రభుత్వపరంగా గర్భిణీగా నమోదు చేసుకున్నప్పటి నుండి నిరంతరంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలియపరిచారు .ముఖ్యంగా మాతృ మరణాలు ,శిశు మరణాలను అరికట్టవలసిన బాధ్యత గర్భిణీ స్త్రీ కుటుంబ సభ్యులకు వైద్య సిబ్బందికి ఉన్నదని అందరూ సమిష్టిగా గర్భిణీ స్త్రీల యొక్క ఆరోగ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మాతృ మరణాలు శిశు మరణాలు నిర్మూలించడం కోసం అనేక రకాల వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వ పరంగావాక్సిన్ లతో పాటు రెండుసార్లు స్కానింగ్ నిర్వహించడం జరుగుతుందని ఈ స్కానింగ్ ముఖ్య ఉద్దేశం గర్భిణీ స్త్రీ కడుపులో పెరుగుతున్న బిడ్డ యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం కోసం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లోనూ ఏరియా ఆసుపత్రిలోనూ సర్వజన ఆసుపత్రిలోనూ అవసరాన్ని బట్టి వైద్య సేవలు నిష్ణాతులైన డాక్టర్లు అందిస్తారని తెలియజేశారు .కావున గర్భిణీ స్త్రీలు తమ యొక్క ఆరోగ్యం మరియు కడుపులో పెరుగుతున్న బిడ్డ యొక్క సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి వైద్య సేవలు ఉచితంగా పొందాలని తెలిపారు ,గర్భిణీ స్త్రీలకు ఆర్ఎంపి వైద్యులు స్కాన్ సెంటర్లకు రె ఫర్ చేసినా ,తెలిసి తెలియని వైద్యం చేసిన కడుపులో పెరుగుతున్న బిడ్డ ఆడ మగ తెలుసుకోవడానికి వారికి సహకరించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని స్కాన్ సెంటర్ల వైద్యులు లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడినట్లయితే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అట్టివారికి మూడు సంరాలు జైలు శిక్ష , 50,000 రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు ,అన్ని స్కానింగ్ సెంటర్ లపై వైద్య ఆరోగ్యశాఖ ఎప్పటికప్పుడు నిఘా ఉంచడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు .అలాగే జిల్లాలో ఏ స్కానింగ్ సెంటర్ డాక్టర్స్ అయినా లేదా ఆర్ఎంపీలైన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ను అతిక్రమించిన ఎడల కఠిన చర్యలు ఉంటావని హెచ్చరించారు. ఏ స్కానింగ్ సెంటర్ నిర్వాహకులైన గర్భస్థ పిండ లింగనిర్ధారణ పరీక్షలకు పాల్పడినట్లయితే అట్టి వారిపై జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ 08554 228234 కు ఫిర్యాదు చేయాలని డి యం హెచ్ ఓ కోరారు.

## కర్లపాలెంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్



**బాపట్ల-నవభూమి :** కర్లపాలెం మండలం ఎం వి రాజుపాలెం గ్రామంలో ఈనెల 29 నుంచి గ్రామ పెద్దలు, యువత ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది. యువతలో శారీరక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు ఇలాంటి క్రీడలను నిర్వహిస్తున్నందుకు గ్రామ కమిటీని పలువురు ప్రశంసిస్తున్నారు.

## పెద్దేరు జలాశయం ద్వారా 248 క్యూసెక్కుల నీరు విడుదల




**మాడుగుల మే 29 నవభూమి :**మాడుగుల : మండలంలోని పెద్దేరు జలాశయంలోకి గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జలాశయం లోకి 248 క్యూ సెక్కుల నీరు వచ్చి చేరింది. జలాశయం నీటిమట్టం 137 మీటర్లు కాగా గురువారం తెల్లవారుజాము కి 135.90 మీటర్ల కు చేరింది.దీంతో 248 క్యూ సెక్కుల నీటిని స్పిల్ వే ద్వారా విడుదల చేసినట్లు జలాశయ ఎఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## పర్యావరణాన్ని కాపాడుతూ పరిశ్రమలను నడుపుకోవాలి

### జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి




**బాపట్ల-నవభూమి :**బాపట్ల జిల్లాలో పర్యావరణాన్ని కాపాడుతూ పరిశ్రమలను నడుపు కోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో ఆక్వా పరిశ్రమలు, రిసార్ట్స్ యజమానులు, హోటల్ యజమానులతో పర్యావరణ పరిరక్షణపై తీసుకోవాల్సిన చర్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆక్వా పరిశ్రమల్లో విడుదల చేసిన వ్యర్థ పదార్థాలను నిల్వ చేయడానికి తప్పనిసరిగా అర ఎకరా భూమిని కేటాయించాలని ఆయన చెప్పారు. ఆక్వా పరిశ్రమల్లో విడుదల చేసిన వ్యర్థపదార్థాలను పంటకాలువలలోకి విడుదల చేయకుండా కట్టడి చేయాలని ఆయన చెప్పారు. ఇరిగేషన్ వనరులు దెబ్బతినకుండా పర్యావరణాన్ని కాపాడాలని యజమానులను కలెక్టర్ కోరారు. రొయ్య ప్రాసెసింగ్ యూనిట్లు ప్రభుత్వం ఆదేశాలను పాటించాలని యాజమాన్యానికి ఆయన చెప్పారు. రొయ్య ప్రాసెసింగ్ యూనిట్లు 45 రోజుల్లోగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో ఆక్వా యాచరీలు 20 ఉన్నాయని, వీటిలో ఏడు ఆక్వా హేచరీలకు లైసెన్స్ లేవని అన్నారు. లైసెన్సులు లేని హేచరీలు నెలరోజుల్లోగా లైసెన్సులు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో రిసార్ట్స్ యజమానులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి గాజు ప్లేట్లను, గాజు బాటిల్స్ వినియోగించాలని ఆయన చెప్పారు. జిల్లాలో రిసార్ట్స్ యజమానులు కోస్టల్ రెగ్యులేషన్ చట్టానికి లోబడి నిర్మాణాలు చేపట్టాలని ఆయన చెప్పారు. రిసార్ట్స్ యజమానులు పర్యాటకులకు మంచి అనుభూతి ఇచ్చే విధంగా సేవలు అందించాలని ఆయన చెప్పారు. రిసార్ట్స్ యజమానులు పర్యాటకులకు సముద్రంలోకి ఈతకు వెళ్లే సమయంలో సూచనల బోర్డులను తప్పనిసరిగా ఇవ్వాలని ఆయన చెప్పారు. పర్యాటకులను ఉత్సాహపరిచే విధంగా ప్లాస్టిక్ ఫ్రీ బోర్డులను రిసెప్షన్లో ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. జిల్లా పంచాయతీ అధికారి, మత్స్య శాఖ జెడి, జిల్లాపర్యాటక శాఖఅధికారి, పొల్యూషన్ బోర్డ్ అధికారులు పరిశ్రమలను, రిసార్ట్స్ ను, హోటళ్లను జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, గ్రామీణ నీటి సరఫరాశాఖ ఎస్ఈ అనంతరాజు, జిల్లాపరిశ్రమలశాఖ మేనేజర్ రామకృష్ణ, పొల్యూషన్ బోర్డ్ ఇ. ఇ రాఘవరెడ్డి, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి. గ్లోరియా, చీరాల రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్.కోడూరు ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.50 వేలు విరాళం

**మాడుగుల మే 29 నవభూమి :**మాడుగుల : మండలంలోని ఎమ్.కోడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధి కి , అమ్మవారి విగ్రహ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు ప్రభావతి దంపతులు 50 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ మొత్తం విరాళాన్ని సంజీవరావు తల్లిదండ్రులు గొల్లవిల్లి రామారావు వరహాలమ్మ జ్ఞాపకార్థం ఆలయ కమిటీ చైర్మన్ పోల రాము కార్యదర్శి రావల బుచ్చిబాబు లకు అందజేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ ముమ్మిన రమణ బాబు , పడాల అప్పల నాయుడు, జల్లి హరిప్రసాద్ , శీరా అప్పల నాయుడు , సియ్యాద్రి భూషణం , కొలిపిల్లి రాజునాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక రీచ్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

హొళగుంద-నవభూమి,మండలంలోని ముద్దటామాగి గ్రామంలో ఇసుకు రీచ్ ఏర్పాటుకు సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించారు. వేదవతి నదిలో సర్వే నెం. 127లో 7,814 హెక్టార్ల విస్తీర్ణంలో 78,140 క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వకాల కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. గ్రామస్థులు మాట్లాడుతూ తమ గ్రామం మీదుగా ఇసుక వాహనాలు వెళ్లేందుకు వీలులేదని, మార్లమాడికి మీదుగా వెళితే ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. గ్రామానికి వచ్చిన సబ్ కలెక్టర్‌కు నెల రోజులుగా తాగునీరు లేదని, పారిశు?ధ్య పనులు చేపట్టలేదని, పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని ఫిర్యాదు చేశారు. అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందన్నారు.ఆంధ్రజ్యోతి విలేకరిపై కార్యదర్శి దౌర్జన్యం వీడియో తీస్తున్న ఆంధ్రజ్యోతి విలేఖరిపై మార్లమా డికి పంచాయతీ కార్యదర్శి దౌర్జన్యానికి పాల్పడ్డారు. దుర్భషలాడుతూ వెళ్లిపొమ్మని, ఎస్సీ కేసు పెడతా అంటూ బెదిరించారు. గ్రామస్థులు కార్యదర్శిని అడ్డుకుని తామే పిలిపించామని ఆగ్రహం వ్యక్తం చేశారు.
కార్యక్రమంలో తహసీల్దార్ నిజాముద్దీన్, గనుల శాఖ డీడీ రవిచంద్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిషోర్ రెడ్డి ఉన్నారు.



## కడప మహానాడుకు బయలుదేరిన అల్లంపాడు పసుపు సైన్యం

### టిడిపి ప్రభుత్వంతో రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### అల్లంపాడు సర్పంచ్ వీరారెడ్డి, టిడిపి నాయకులు గూడాల శ్రీనివాసులు, షేక్ ఖాజా హుస్సేన్ మాజీ సర్పంచ్ విమాకాషం



మర్రిపాడు నవభూమి :రాష్ట్ర ధర్మదాయ దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ జనార్దన్ నాయుడు పిలుపుమేరకు కడప మహానాడు బహిరంగ సభకు అల్లం పాడు టిడిపి నాయకులు సర్పంచ్ వీరారెడ్డి, గుడాల శ్రీనివాసులు, షేక్ ఖాజా హుస్సేన్ ఆధ్వర్యంలో పశువు సైన్యం చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి నిదానంతో భారీగా బయలుదేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఇంత పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు ఇసుకేస్తే రాలనంత పసుపు సైన్యం చూసి చాలా ఆనందంగా ఉందని అదేవిధంగా మన రాష్ట్ర అభివృద్ధి కావాలంటే టిడిపి తో సాధ్యమవుతుందని దీనికి నిదర్శనం కడప మహానాడు కారణమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అల్లం పాడు టిడిపి నాయకులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి ఎన్టీఆర్



ఆదోని-నవభూమి :పేదల పెన్నిధి న్టీఆర్ అని టీడీపీ జిల్లా కార్యదర్శి భూపాల్ చౌదరి, యువ నాయకులు సిద్దార్థ నాయుడు, రంగస్వామి నాయుడు అన్నారు. పట్టణంలో కార్యకర్తలతో కలిసి ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన ఆశయాలను సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. వెంకన్న పేట కురువ మల్లికార్జున, రామస్వామి, రంగన్న, కౌన్సిలర్ పార్వతి, బాలస్వామి, శివ పాల్గొన్నారు.ఆలూరు: ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని టీడీపీ నాయకుడు గిరిమల్లేష్ గౌడ్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో 102వ జయంతి నిర్వహించారు. నరసప్ప, కొమ్ము రామాంజనేయులు, మసాల జగన్, గుండన్న, నెట్టెప్ప, అట్టేకల్ గోపాల్, రామయ్య, గోవింద్, ఆంజనేయ, గోవింద్ పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ గోవింద్‌సింగ్, డీటీ విజయ్‌కుమార్, ఆర్ఐ బసవన్నగౌడ్, వీఆర్వోలు రవి, రామాంజనేయలు మహేంద్ర, నివాళి అర్పించారు.పత్తికొండ: దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ పేదలపెన్నిధి అని టీడీపీ జిల్లాఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, లీగల్ సెల్ రాష్ట్రసభ్యుడు సురేష్‌కుమార్ అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పత్తికొండ బుధవారం మార్కెట్ యార్డ్‌వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం ప్రభుత్వఆసుపత్రిలో రోగులకు పండ్లు , బ్రెడ్డు పంపిణీ చేశారు. శారదా వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. నాయకులు ప్రమోద్ కుమార్ రెడ్డి, తిరుపాల్, రామానాయుడు, సోమ్లానాయక్, బీటీగోవిందు, చక్కాగోపాల్, దస్తగిరి రెడ్డి, సింగం శ్రీనివాసులు, మీరాహుసేన్, ఉచ్చీరప్ప పాల్గొన్నారు.తుగ్గలి: ఎన్టీఆర్ సేవలు మరువలేనివని సర్పంచ్ విజయలక్ష్మి, మధు బాబు అన్నారు. బుధవారం అమీనాబాదులో జయంతి నిర్వహిం చారు. వేమన్న చౌదరి, సతీష్ చౌదరి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.మద్దికెర: మాజీ జడ్పీటీసీ సభ్యుడు జమేదార్ రాజన్న యాదవ్, తెలుగు యువత ఉపాధ్యక్షుడు చంద్రమోహన్ పాల్గొన్నారు.

## వానాకాలంలో జాగ్రత్త!

ఆలూరు-,(నవభూమి):రుతుపవ నాల రాకతో వర్షాలు ప్రారంభమయ్యాయి. వేడిగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. చల్లబడి గాలులు వీస్తున్నాయి. ఈ వాతావరణ మార్పులతో చిన్నారులు, వృద్ధులు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండటంతో రోగాల బారిన పడే ప్రమాదం ఉంది. దీన్ని నివారించేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.సీజనల్ వ్యాధులు వాతావరణంలో మార్పుల వల్ల ఆస్తమా, ఎలర్జీ, గొంతునొప్పి, తుమ్ములు రావడం, న్యూమో నియా, బ్రాంకైటీస్, ముక్కు కారడం వంటి సమస్యలు వస్తాయి. నీరు నిలిచిన ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంది డెంగీ, మలేరియా ప్రబలే అవకాశం ఉంది. వాంతులు, విరేచనాలు, టైఫాయిడ్ లక్షణాలు కనిపిస్తాయి. మైగ్రేన్ ఉన్న వారికి మరింత ఇబ్బందిగా ఉంటుంది.వైద్యుల సూచనలురోగ నిరోధక శక్తిని పెంచేందుకు విటమిన్ సీ అధికంగా ఉన్న నిమ్మ, నారింజ, బత్తాయి పళ్ల రసాలు, ఆకుకూరలు తీసుకోవాలి.వెలుతురు బాగా వచ్చేలా చూసుకోవాలి. దీంతో గాలి నుంచి వచ్చే ఇన్‌ఫెక్షన్లను నివారించవచ్చు.వెచ్చటి దుస్తులు ధరించాలి. వృద్ధులు బయట తిరగకూడదు. రక్తపోటు, మధుమేహ వ్యాధిగ్రస్తులు పరీక్షించుకుంటూ ఉండాలి.నూనె పదార్థాలు తక్కువగా తీసుకోవాలి. తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవాలి. నీరు ఎక్కువగా తాగాలిబయటకు వెళ్లే సమయంలో తప్పక మాస్క్ ధరించాలి.చేతులు కడుకున్నాకే భోజనం చేయాలి.ఇబ్బందిగా ఉంటే వైద్యులను సంప్రదించాలి.జ్వరం, కళ్లు తిరగడం లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయవద్దు. సొంత వైద్యం మాని, వైద్యులను సంప్రదించి వైద్యసేవలు పొందాలి. వైద్యులు సూచించిన మందులను మాత్రమే వాడాలి. సామాజిక మాధ్యమాల్లో చూసిన వాటిని అనుసరించద్దు,



# ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి

◆ నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణ





అనంతపురం, మే 29 నవభూమి :అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయం ముందు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డ్వామా పిడి సలీం భాష, డి.ఎం.హెచ్.ఓ డా.ఈబి.దేవి, నగరపాలక సంస్థ ఎస్ఈ చంద్రశేఖర్, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.భాస్కర్, యోగా గురువులు కృష్ణవేణి, దివాకర్, గురు రాజా, డెమో త్యాగరాజ్ ,డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర, ఆయా శాఖల అధికారులు, నగరపాలక సంస్థ సిబ్బంది, ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజలం దరూ ఆరోగ్యంగా ఉండాలని యోగా కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగిం దన్నారు. ప్రజలం దరూ శరీరాన్ని ఫిట్నెస్ గా ఉంచుకోవాలని, శరీరం ఫిట్నెస్ గా ఉంటే ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా ఉదయం గంట సేపు మన శరీరాన్ని యోగ వైపు మరలించాలన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకోసం, త్యాగాలు చేయడానికి సంసిద్ధంగా నగరపాలక సంస్థ అధికారులు, పారిశుద్ధ్య మరియు ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు ఎల్లవేళలా ఉంటామన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి, అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యోగ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆర్ట్స్ కాలేజ్ వివేకానంద యోగా సెంటర్ యోగ గురువు వై.ఆంజనేయులు, పాల్గొన్నారు.

### కామ్రేడ్ చివుకుల శేషశాస్త్రి ఆశయాలను

# ఆదర్శంగా తీసుకోవాలి

◆ సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ





బాపట్ల-నవభూమి :కామ్రేడ్ చివకుల శేషశాస్త్రి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ జల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు. గురువారం శేషశాస్త్రి స్మారక కమిటీ ఆధ్వర్యంలో చివుకుల శేషశాస్త్రి సెంటర్ బాపట్ల కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన 75వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన శేషశాస్త్రి స్మారక సభలో ఆయన మాట్లాడారు. సభకు శేషశాస్త్రి స్మారక కమిటీ చైర్మన్ కారుమంచి విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో సింగరకొండ మాట్లాడుతూ జాతీయ కుల మత లింగ బేధం లేకుండా రైతు కూలీ యువజన విద్యార్థి ఉద్యమాలకు ఆయన ప్రాణం పోశారని శ్రాస్తి స్ఫూర్తితో నేడు కమ్యూనిస్టులు ఉద్యమించాలన్నారు.శేషశాస్త్రి ఉద్యమ స్ఫూర్తితో నేటి ఉద్యమం నడిపితే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. నేటికీ ఉప్పరపాలెం ప్రాంతంలో శేషశాస్త్రిని ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకుంటూ ఉంటారన్నారు. శేష శాస్త్రి భావాలను అలవర్చుకుని నేటి కమ్యూనిస్టు నాయకులు ప్రజా ఉద్యమాలు కొనసాగించాలన్నారు.చివరి వరకు సమాజంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాటాలు ఉద్యమాలు నడిపి జీవితాన్ని త్యాగం చేశారన్నారు. విప్లవ రచయితల సంఘం రాష్ట్ర నాయకులు సిఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ కార్మికుల్ని కర్షకుల్ని సంఘటిత పరిచే తరతరాల నుంచి బానిసత్వంలో సతమతమయ్యే వాళ్లకు చైతన్య స్వరూప కలిగించి వారి హక్కులు కోసం పోరాటాల్లో అగ్రగామిగా నిలిచిన చివకుల శేషశాస్త్రి మరణించి 75 ఏళ్ల అయినా ప్రజల్లో ఆయన ఆశయాలకు మరణం లేదని అన్నారు. 75 ఏళ్ల తర్వాత శేషశాస్త్రిని స్మరించుకోవడం అప్పట్లోనే ప్రజలను ప్రజల పక్షాన నిలిచి వారి సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమించిన విప్లవకారుడు శేషశాస్త్రి అన్నారు. నేడు శాస్త్రిని స్మరించుకోవడం కమ్యూనిస్టు ఉద్యమ కారులందరిని స్మరించుకున్నట్లేనన్నారు. ఎందరో పుడతారు మరణిస్తారు అయితే కొందరు మాత్రం ప్రజల్లో నిరంతరం జీవించే ఉంటారన్నారని వారిలో చివుకుల శేషశాస్త్రి ఒకరు అన్నారు. శేషశాస్త్రి భౌతికంగా లేకపోయినా ఆయన స్ఫూర్తి నేటి తరానికి అవసరమన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలిసారిగా మునిసిపల్ పారిశుధ్య కార్మికుల సంఘం ఏర్పాటు చేసి వారి సమస్యల కోసం పోరాటం చేశారన్నారు.ఇప్పటికీ బాపట్ల పట్టణంలో ఉప్పరపాలెం ప్రాంతంలో ఆయనను స్ఫూర్తిగా తీసుకొని వారి పిల్లలకు శేషశాస్త్రి అని పేర్లు పెట్టుకున్న వారు ఎంతోమంది ఉన్నారన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు మేకల ప్రసాద్ మాట్లాడుతూ ప్రజ ప్రజలు ఉద్యమిస్తేనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు కుల నిర్మాణం నిర్మూలన కోసం ఎంతగానో కృషి చేశారన్నారు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన శేషశాస్త్రి ని మన జాతులకు సమాజంలో ప్రత్యేక స్థానం కల్పించేందుకు పోరాటం చేశారన్నారు. నల్లమడ రైతు సంఘం నాయకులు కొల్ల రాజమోహన్ మాట్లాడుతూ కామ్రేడ్ చూపుల శేషశాస్త్రి కొల్లా వెంకయ్య ఉద్యమస్ఫూర్తితో నల్లమడ రైతు ఉద్యమాన్ని కొనసాగించి రైతు సమస్యల పై పోరాడుతామన్నారు. తొలుత చెవుకుల శేషశాస్త్రి స్మారక స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు శేషశాస్త్రికి ఘన నివాళులర్పించారు. కే శరత్ కోట,వెంకటేశ్వర్ రెడ్డి,సభలో విప్లవ గీతాలు ఆలపించారు. సభలో కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు కృష్ణ సిపిఐ ఎంఎల్ రేపల్లె ప్రాంత నాయకురాలు మండల శోభారాణి, పొందుగుల మస్తాన్రావు, బిఎస్పి పార్టీ నియోజకవర్గ బీఎస్పీ జిల్లా పార్టీ అధ్యక్షులు గుదే రాజారావు, ప్రసంగించిన సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండయ్య, పార్టీ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వై భాస్కరరావు, నాగేశ్వరరావు, అద్వా నాయకురాలు సుభాషిని పాల్గొన్నారు.

# ఎవ్వరూ అధైర్యపడవద్దు.. అండగా ఉంటాం

◆ న్యాయస్థానాలపై నమ్మకం ఉంది.. ఖచ్చితంగా న్యాయం గెలుస్తుంది ◆ మాజీ మంత్రి కాకాణి కుమార్తె కాకాణి పూజిత



నెల్లూరు,మే 29,(నవభూమి): సర్వేపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎవరు అధైర్యపడి, అసహనానికి గురి కావద్దు,సమన్వయంగా ఉండండి.. మా కుటుంబానికి అండగా నిలిచిన, ప్రజలందరి కోసం మేము నిరంతరం అందుబాటులో ఉంటామని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజిత భరోసా ఇచ్చారు.నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి,ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె శ్రీమతి కాకాణి పూజిత మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో మా తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రజల్లో అభిమానాన్ని సంపాదించుకున్నారన్నారు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజలకు అండగా నిలవాలని తాపత్రయపడిన వ్యక్తి తమ తండ్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు.మా నాన్న కిందిస్థాయి నుండి కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి కార్యకర్తల కష్టాలు తెలిసిన నాయకుడు అన్నారు.ఏ పదవి చేపట్టినా,ఆ పదవులకే వన్నెతెచ్చిన వ్యక్తి మా తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అని,కుటుంబ సభ్యుల కంటే ప్రజలకే ప్రాధాన్యతనిచ్చిన మహోన్నత వ్యక్తి కాకాణి గోవర్ధన్ రెడ్డి అని తెలిపారు.జిల్లా పరిషత్ చైర్మన్ గా, శాసనసభ్యునిగా,మంత్రిగా ఏ పదవి చేపట్టినా ప్రజలకు మంచి చేయాలనే సంకల్పంతోనే పని చేశారన్నారు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ,వారి సమస్యలు తీర్చేందుకు పోరాడిన వ్యక్తి గోవర్ధన్ రెడ్డి అని,రాజకీయాల్లో ప్రత్యర్థులుగా భావించాలి తప్ప,ఎవర్నీ శత్రువుగా భావించ కూడదని మాకు ఉన్నత విలువలు నేర్పిన వ్యక్తి మా తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అని తెలియ జేశారు.వై.యస్.జగన్మోహన్ రెడ్డి నాన్న తప్పు చేయలేదని ధృడంగా నమ్ముతున్నారు. ఇటువంటి కష్టకాలంలో మా గురించి,నాన్న గురించి ఆరా తీస్తూ,నేనున్నానంటూ, జగన్మోహన్ రెడ్డి భరోసా ఇవ్వడం మా అదృష్టం అన్నారు.నాన్నను ఇబ్బందులకు గురిచేయాలని అక్రమ కేసులు పెట్టి, జైళ్లకు పంపి భయపెట్టాలని చూడటం అన్యాయం అన్నారు.నాన్న పై కేసులు పెట్టి భయపెట్టాలని చూసినా లెక్కచేయకుండా, ప్రజాగళాన్ని తన గళంగా వినిపించారన్నారు.న్యాయస్థానాలపై నమ్మకం ఉంది.. ఖచ్చితంగా నాన్న జైళ్లు నుండి కడిగిన ముత్యంలా తిరిగి వచ్చి,మరింత ఉత్సాహంతో ప్రజల కోసం తన గళం విప్పుతారన్నారు.ఎవరెన్ని ఇబ్బందులు పెట్టినా,ఎన్ని కష్టాలు పెట్టినా,మా తండ్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వెంట నిలబడుతున్న ప్రతిఒక్కరికి మా కుటుంబ సభ్యుల తరపున పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం వైసిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై నిల్వ ఉన్న మురుగునీరు

ధర్మవరం-నవభూమి :మండలంలోని చింతలపల్లి గ్రామంలో రహదారిపై మురు గునీరు నిల్వ ఉంటోంది. గ్రామంలో మురుగు కాలువలు లేక రోడ్డంతా నీరు పారుతోంది. ఆ నీరు ప్రభుత్వ పాఠశాల వద్ద నిల్వ ఉండటంతో తీవ్ర దుర్వాసన వస్తోందని ఆ గ్రామస్థులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది వాపోతున్నారు. చిన్నపాటి వర్షం వచ్చినా ఆ నీరంతా అక్కడికి చేరి మడుగును తలపి స్తోందన్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



## ఎన్టీఆర్‌కు ఘన నివాళి




కర్నూలు-నవభూమి :నగర పాలక కార్యాల యంలో బుధవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కార్పొరేషన కమిషనర్ ఎస్.రవీంద్రబాబు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 1982లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు ఖ్యాతిని ప్రపంచ దేశాలకు విస్తరింపజేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. పేదలకు రూ.2కే బియ్యం, తాలూకా వ్యవస్థ నుంచి మండల వ్యవస్థ రూప కల్పన, మహిళలకు సమాన ఆస్తి వాటా హక్కు వంటి గొప్ప సంస్క రణలకు నాంది పలికారని కొనియాడారు. కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజా రోగ్య అధికారి కె.విశ్వేశ్వరరెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ చండీప్రసాద్, ఇనచార్జి ఎస్ఈ శేషసాయి, టీపీఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెం డెంట్లు రామకృష్ణ, స్వర్ణలత, మంజూర్ బాషా, సుబ్బన్న పాల్గొన్నారు. జిల్లా పరిషత మినీ సమావేశ భవనంలో ఎన్టీఆర్ చిత్రపటానికి జడ్పీ సీఈఓ జి.నాసరరెడ్డి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జి.నాసరరెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ పెద్ద సినిమా నటుడు, నిర్మాత, రాజకీయ నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బారెడ్డి, అధికారులు సరస్వతమ్మ, నాగేంద్రప్ర సాద్, జితేంద్ర, పుల్లయ్య, బసవశేఖర్, ఉద్యోగులు ప్రసాద్, శ్రీనివాసులు పాల్గొన్నారు.ఫ జిల్లా పరిషత ఆవరణలోని విశ్వేశ్వరయ్య భవన పంచాయ తీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో ఎస్ఈ వి.రామచంద్రారెడ్డి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో కర్నూలు ఈఈ ఎస్‌సీఈ మద్దన్న, డిప్లమా ఇంజనీర్స్ అసో సియేషన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్ర, డీఈలు రవీంద్రనాథరెడ్డి, శ్రీనివాసులు, కర్రెన్న, ఏఈలు ముక్తార్, అమర్ పాల్గొన్నారు.

## ఏనుగుల బీభత్సం.. ఫారెస్ట్ అధికారులపై అటాక్

తిరుపతి-నవభూమి :రాష్ట్రంలోని చిత్తూరు, తిరుపతి జిల్లాలో ఏనుగులు నానా హంగామా సృష్టిస్తుంటాయి. చేతికి వచ్చిన పంటలపై దాడి చేసి నాశనం చేస్తాయి. ఏనుగుల దాడిలో ఇప్పటికే ఎంతో మంది గాయపడగా.. పలువురు ప్రాణాలు కూడా కోల్పోయారు. ఏనుగుల గుంపులను తరమిసేందుకు అటవీశాఖ సిబ్బంది కూడా ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. ఏ క్షణం ఎక్కడి నుంచి గజరాజులు దాడి చేస్తాయో అని అక్కడి ప్రజలు వణికిపోతున్న పరిస్థితి. తాజాగా తిరుపతి జిల్లాలో ఏనుగులు బీభత్సం సృష్టించాయి. బోయిపల్లి అటవీప్రాంతంలో ఏనుగులు సంచరిస్తున్నాయి.డ్రోన్ కెమెరాల ద్వారా ఏనుగుల గుంపును గుర్తించిన అటవీశాఖ సిబ్బంది వాటిని అడవిలోనికి తరిమేసేందుకు ప్రయత్నిస్తూ ఉండగా అటవీశాఖ సిబ్బందిపై ఏనుగులు తిరగబడ్డాయి. దీంతో ఫారెస్ట్ సిబ్బంది ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పరిగెత్తారు. ఏనుగుల దాడిలో ఇద్దరు గాయపడ్డారు. వెంటనే వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. మరోవైపు కోటకాడపల్లి, ఎలమంద, ఉప్పికాయపెంట గ్రామాల ప్రజలు పొలాల వద్దకు వెళ్లవద్దని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.కాగా.. జంట ఏనుగులు సంచరిస్తున్న విషయాన్ని గ్రామస్తులు అటవీశాఖ సిబ్బందికి సమాచారం అందించారు. వారు కూడా డ్రోన్ కెమెరాల ద్వారా ఏనుగుల కదలికలను గుర్తించి.. వాటిని బెదరగొట్టి తరిమేసేందుకు ప్రయత్నించారు. పంట చేతికొచ్చే సమయంలో ఏనుగులు బీభత్సం సృష్టిస్తే తీవ్ర నష్టం వాటిల్లితుంది. దీంతో గజరాజులను తరిమికొట్టేందుకు అటవీశాఖ సిబ్బంది యత్నించారు. అయితే అనుకోని విధంగా ఏనుగులు వీరిపై తిరగబడ్డాయి. దీంతో భయాందోళనకు గురైన ఎలిఫెంట్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అక్కడి నుంచి పరుగులు పెట్టారు. ఈ క్రమంలో ఇద్దరు సిబ్బందికి గాయాలయ్యాయి. సెక్షన్ ఆఫీసర్ మునుస్వామి, గార్డు లక్ష్మీ ప్రసాద్ గాయపడగా... వెంటనే వారిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. ప్రస్తుతం వారు ఇద్దరు కోలుకుంటున్నారు. అయితే ఏ క్షణమైనా ఏనుగుల గుంపు వచ్చే అవకాశం ఉండటంతో చుట్టుపక్కల గ్రామ ప్రజలను అటవీ అధికారులు అప్రమత్తం చేశారు.

## పట్టపగలే గజదాడులు

సోమల-నవభూమి:సోమల మండలంలోని అటవీ సరిహద్దు పొలాలపై గజదాడులు కొనసాగుతున్నాయి. బుధవారం ఉదయం 14 ఏనుగుల గుంపు రాంపల్లె బీట్ సమీపంలో సంచరించడంతో రైతులు భయాందోళనలో పడ్డారు. రాంపల్లె బీట్ సమీపంలోని బాబురెడ్డి టమోటా, మామిడి తోటల్లో స్వైరవిహారం చేసిన ఏనుగులు టమోటాపండ్లను తిని తొక్కేశాయి. ఊతంగా నాటిన కర్రలను ధ్వంసం చేసి, బోరు, డ్రిప్ పరికరాలను విరిచేశాయి. ఏనుగుల దాడులను గుర్తించిన పరిసరాల రైతులు జట్లుగా ఏర్పడి టపాసులు పేల్చుతూ, డప్పుల శబ్దంతో వాటిని పత్రపల్లె వైపు దారి మళ్లించారు. అయితే రెడ్డివారిపల్లె, బోనమంద, చిన్నకమపల్లె, పేటూరు వైపు మామిడి, టమోటా సాగు వందల ఎకరాల్లో ఉండడంతో ఆయా గ్రామాల రైతులు ఆందోళన పడుతున్నారు. ఏనుగుల గుంపు చిన్నఉప్పరపల్లె సమీపంలోని చెరువుకోన నుంచి రాంపల్లెబీట్, పత్రపల్లె, ఇర్లపల్లె, కొత్తూరు, రెడ్డివారిపల్లె మీదుగా బోనమంద, దుర్గంకొండ ప్రాంతంలో తరచూ సంచరిస్తున్నాయి. ఏనుగుల దాడుల్లో పంటలు, ఆస్తులు నాశనమవుతున్నాయి. రైతులు పొలాల వైపు వెళ్లలేకపోతున్నారు. ప్రస్తుతం మామిడి సీజన్ కావడంతో తోటల వద్ద కాపలా ఉన్న కూలీలు, గొర్రెల కాపర్లు గ్రామాల్లోనే ఉండిపోతున్నారు. ముఖ్యంగా అటవీ శివారుల్లోని ఇర్లపల్లె, రెడ్డివారిపల్లె, బోనమంద ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఇర్లపల్లెలోని పలువురు యానాదులు గొర్రెలు, మేకల పెంపకంతో జీవనం సాగిస్తూ ఉన్నారు. వీరంతా ఏనుగుల సంచారంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఇళ్ల ముందు మంటలు వేసుకొని ఏ సమయంలో ఏనుగులు వస్తాయోనని ఆందోళన చెందుతున్నారు. అటవీ అధికారులు స్పందించి నిపుణులైన ట్రాకర్ల ద్వారా ఏనుగులను అటవీప్రాంతానికి తరలించాలని రైతులు కోరుతున్నారు.

